# MIC Electronics Limited

An ISO 9001:2015, ISO 14001:2015 and ISO 45001:2018 Certified Company

**Date: February 03, 2026**

**To**

| | |
|---|---|
| **Listing Compliance Department** | **Listing Compliance Department** |
| **M/s. BSE Limited** | **M/s. National Stock Exchange of India Limited** |
| Phiroze Jeejeebhoy Towers | Exchange Plaza, 5th Floor, Plot No. C/1, G Block, |
| Dalal Street | Bandra Kurla Complex, Bandra (E), |
| Mumbai- 400001 | Mumbai 400 051 |
| **Scrip Code: 532850** | **Scrip Symbol: MICEL** |

Dear Sir/Madam,

**Sub: Newspaper Advertisement of Publication of Unaudited (Standalone & Consolidated) Financial Results for the Quarter Ended September 30, 2025.**

Please find enclosed copies of the newspaper advertisement published by the Company in the newspapers, i.e., Business Standard (English) and Teluguprabha (Regional), on February 02, 2026, regarding the publication of the unaudited (standalone & consolidated) financial results of the Company for the quarter ended December 31, 2025.

Kindly take the intimation on record.

Thanking you,

Yours truly,
**For MIC Electronics Limited**

LAKSHMI SOWJANYA ALLA
Digitally signed by LAKSHMI SOWJANYA ALLA
Date: 2026.02.03 16:55:29 +05'30'

MIC Electronics Limited Hyd

**Lakshmi Sowjanya Alla**
Company Secretary & Compliance Officer

Encl: A/a.

# ఇష్టారాజ్యంగా విస్తరణ

**Chargesheet తెలుగుప్రభ చార్జ్‌షీట్**

- సిగాచీ పరిశ్రమకు తొలుత చెప్పినది 25 ఎకరాలే
- ఆ తర్వాత ఏకంగా 120 ఎకరాల వరకు సాగిన విస్తరణ
- నాలుగు రెట్లకు పైగా పెరిగిన రసాయన పరిశ్రమ
- కర్నూలు పారిశ్రామిక వాడలో ఎడాపెడా ఉల్లంఘనలు
- ప్రభుత్వ కనుసన్నల్లోనే కొనసాగుతున్న విధ్వంసకాండ



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగు ప్రభ): వామనుడు తొలుత మూడడుగుల నేల చాలని చెబుతాడు. అది విని బలిచక్రవర్తి అంతేకదా అనుకుంటాడు. ఆ మూడు అడుగుల్లోనే యావత్ ప్రపంచాన్నీ ఆక్రమిస్తాడు. అయితే, అదంతా లోక కళ్యాణార్థం శ్రీ మహావిష్ణువు చేసిన మహత్కార్యం.

ఇక్కడ మాత్రం సిగాచీ పరిశ్రమ తొలుత 25 ఎకరాల్లో మాత్రమే రసాయన పరిశ్రమ ఏర్పాటు చేస్తామని చెప్పింది. అది కాస్తా ఇప్పుడు ఏకంగా 120 ఎకరాలకు విస్తరించింది. 25 ఎకరాల స్థాయిలో ఉంటేనే భరించలేమని అనుకుంటే.. ఇప్పుడు ఇంత భారీ పరిశ్రమ నుంచి వెలువడే ప్రమాదకర కాలుష్యం ఇంకెంత ముప్పు తెచ్చిపెడుతుందోనని కర్నూలు జిల్లాలో తీవ్ర ఆందోళన వ్యక్తమవుతోంది.

ఓర్వకల్లు పారిశ్రామికవాడ పరిధిలోని గట్టుపాడు గ్రామ పరిధిలో సిగాచీ రసాయన పరిశ్రమ చేపట్టిన విస్తరణపై పర్యావరణవేత్తలు, సామాజిక శాస్త్రవేత్తలు తీవ్ర ఆందోళనలు, అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. తొలుత కేవలం పరిమిత స్థాయిలోనే ఉంటుందని ప్రతిపాదించిన ఈ ప్రాజెక్టు.. క్రమంగా భారీ రసాయన పరిశ్రమగా రూపాంతరం చెందిందన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ విస్తరణ ప్రక్రియలో పర్యావరణ నిబంధనలు, భూవినియోగ పరిమితులు పక్కనపడ్డాయన్న విమర్శలు బలంగా వినిపిస్తున్నాయి. వీటన్నింటికీ ప్రభుత్వ పెద్దల అండదండలు పుష్కలంగా ఉండడం వల్లే ఇదంతా సాధ్యమని తెలుస్తోంది.

### మొదటి దశ కేటాయింపు: 25.09 ఎకరాలు

సిగాచీ ఇండస్ట్రీస్ తొలుత గట్టుపాడు గ్రామ పరిధిలోని ఓర్వకల్లు పారిశ్రామిక వాడలోని ప్లాట్ నంబర్ ఎ–10, సర్వే నెంబర్ 303లో 25.09 ఎకరాల భూమిని మాత్రమే పొందింది. ఈ స్థలంలో బల్క్ డ్రగ్స్, స్పెషాలిటీ కెమికల్స్ తయారీ కోసం రూ.285 కోట్ల పెట్టుబడితో పరిశ్రమ ఏర్పాటు చేయాలనే ప్రతిపాదనకు అంచనాలు రూపొందాయి. ఈ దశలో ప్రాజెక్టును ఒక పరిమిత స్థాయి పరిశ్రమగా అధికారులు పైకి చూపించారు. అప్పటి అంచనాల్లోనే భవిష్యత్తు విస్తరణ ప్రభావాలను సమగ్రంగా పరిశీలించలేదన్న విమర్శలు ఇప్పుడు తెరపైకి వస్తున్నాయి.

### విస్తరణ ప్రతిపాదన: అదనంగా 94.70 ఎకరాలు

మొదటి యూనిట్‌కు సంబంధించిన అంచనా ప్రక్రియ కొనసాగుతుండగానే, సంస్థ మరో కీలక సమాచారాన్ని రాష్ట్ర నిపుణుల అంచనా కమిటీ ముందుంచింది. రెండో తయారీ యూనిట్ కోసం 94.70 ఎకరాల అదనపు భూమిని సమకూర్చుకున్నామని సంస్థ వెల్లడించింది. ఈ భూమి వెదివేముల గ్రామంలో, మొదటి యూనిట్‌కు కేవలం 700 మీటర్ల దూరంలో మాత్రమే ఉంది. ఈ రెండో యూనిట్‌కు సంస్థ రూ. 1,090 కోట్ల భారీ పెట్టుబడిని ప్రతిపాదించింది. దీంతో మొత్తం ప్రాజెక్టు పరిమాణం ఒక్కసారిగా గణనీయంగా పెరిగిపోయింది.

### ఎస్ఐపీబీ ద్వారా ప్రభుత్వ అనుమతి

సిగాచీ పరిశ్రమ తలపెట్టిన ఈ భారీ విస్తరణకు రాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) అధికారిక ముద్ర వేసింది. 2025 నవంబరు 7వ తేదీన జరిగిన సమావేశం అనంతరం, నవంబరు 13వ తేదీన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఇందుకు అనుకూలంగా ఆమోద ముద్ర వేస్తూ జీఓ ఎంఎస్ నంబర్ 215ను జారీ చేసింది. ఈ ఉత్తర్వుల ప్రకారం, ఎకరా రూ.30 లక్షల ధరకు 94.70 ఎకరాల భూమిని సిగాచీ ఇండస్ట్రీస్‌కు కేటాయించింది. సంస్థ మొదట అదనంగా 100.36 ఎకరాలు కోరినప్పటికీ, ప్రభుత్వం 94.70 ఎకరాలకు అనుమతి ఇచ్చింది. ఈ భూమిపై సింథటిక్ ఆర్గానిక్ కెమికల్స్ తయారీ యూనిట్ ఏర్పాటు చేయడానికి సిగాచీ ఇండస్ట్రీస్ మొత్తం రంగం సిద్ధం చేసేసుకుంది. ప్రభుత్వం నుంచి ఇంత పెద్ద స్థాయిలో అండదండలు ఉండడం వల్లనే రాయలసీమలోని కర్నూలు జిల్లా పరిధిలో ఇంత పెద్ద రసాయన బాంబు ప్రజల నెత్తిన పడబోతోంది.

### పర్యావరణ సంఘాల అభ్యంతరాలు

"ప్రజల కోసం శాస్త్రవేత్తలు" సంస్థ ఈ విస్తరణ ప్రణాళికలను తీవ్రంగా వ్యతిరేకిస్తోంది. మొదట చిన్న ప్రాజెక్టుగా చూపించి, క్రమంగా నాలుగు రెట్లు పెంచడం అన్యాయమని ఆ సంస్థ అభిప్రాయపడుతోంది. మొత్తంగా చూస్తే ఈ రెండు యూనిట్లు కలిపి దాదాపు 120 ఎకరాలు, రూ. 1,375 కోట్ల పెట్టుబడితో ఏర్పడే భారీ రసాయన పరిశ్రమగా మారుతాయని సైంటిస్ట్స్ ఫర్ ద పీపుల్ సంస్థకు చెందిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ కలపాల బాబూరావు ఆందోళన వ్యక్తం చేశారు. ఇలాంటి ప్రాజెక్టును విడివిడిగా దరఖాస్తులు చేసి అంచనాలకు పంపడం ద్వారా కేంద్ర స్థాయి పర్యావరణ పరిశీలన నుంచి తప్పించుకునే ప్రయత్నం జరిగిందని ఆయన ఆరోపిస్తున్నారు. సాధారణంగా అయితే విడివిడిగా ఉన్న పరిశ్రమలకు రాష్ట్రస్థాయి పరిశీలన సరిపోతుంది. అదే పెద్దస్థాయి పరిశ్రమలకు అయితే మాత్రం కేంద్ర స్థాయిలో పర్యావరణ పరిశీలన అవసరం అవుతుంది. అప్పుడు పరిశ్రమలోని లొసుగులు అన్నీ బయటపడతాయి. దీనివల్ల సామాన్య ప్రజలకు కలిగే ప్రమాదం మొత్తం తెలిసిపోతుంది. ఇక్కడి రాజకీయ నాయకుల మద్దతుతో, అధికారులను కొనేయడం కుదరదు. అందుకే అత్యంత పకడ్బందీగా వ్యవహరించి, ఒకేసారి పెద్ద ఫ్యాక్టరీ పెట్టడం కాకుండా, విస్తరణ పేరుతో నాటకాలు ఆడుతోందని స్పష్టమవుతోంది. ఈ విధానాన్ని "సలామీ స్లైసింగ్" అని అభివర్ణిస్తారు.

### సమగ్ర పరిశీలన అవసరం

సిగాచీ రసాయన పరిశ్రమ విస్తరణ అంశాన్ని విడివిడి ఫ్యాక్టరీలుగా కాకుండా ఒకే భారీ ప్రాజెక్టుగా పరిగణించి, సమగ్ర పర్యావరణ ప్రభావ అంచనాలు చేపట్టాలని పర్యావరణ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. భవిష్యత్తులో గ్రామీణ ప్రాంతాలపై, నీటి వనరులపై, ప్రజల ఆరోగ్యంపై పడే ప్రభావాలను ముందే అంచనా వేయాలని వారు స్పష్టం చేస్తున్నారు.

**మౌలిక సదుపాయాలపై పెరిగిన భారం**

ఇంత పెద్ద విస్తరణతో పారిశ్రామికవాడపై పడే మౌలిక సదుపాయాల భారం గురించి ఎలాంటి సమగ్ర పర్యావరణ అంచనా జరగలేదని విమర్శలు వస్తున్నాయి. నీటి అవసరాలు, మలిన జలాల ఉత్పత్తి, వ్యర్థాల నిర్వహణ వంటి అంశాలను విస్తృత స్థాయిలో పరిశీలించలేదు. ఓర్వకల్లు పారిశ్రామిక పార్కును మొదట 'ఆరెంజ్ క్యాటగిరీ' ఫార్ములేషన్ యూనిట్లకు మాత్రమే అనుమతిస్తూ ప్రణాళికలు రూపొందించారు. అయితే ఇప్పుడు అక్కడ అత్యంత ప్రమాదకరమైన 'రెడ్ క్యాటగిరీ' రసాయన పరిశ్రమలు ఏర్పాటు చేయాలని చూస్తున్నారని పర్యావరణ సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ మార్పు పారిశ్రామికవాడ భూ వినియోగ స్వరూపాన్నే పూర్తిగా మార్చేస్తుందని వారు హెచ్చరిస్తున్నారు.

---

## 'ఎస్ఎల్బీసీ' పనుల్లో జాప్యం సహించం

- ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతపై ప్రత్యేక దృష్టి
- నిరంతర సమీక్షకు రూట్ మ్యాప్.. కేంద్ర అనుమతులు వేగవంతం చేయాలి
- సొరంగం పనుల్లో సింగరేణిని భాగస్వామ్యం చేయాలి
- నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ) : రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన శ్రీశైలం ఎడమగట్టు కాలువ (ఎస్ఎల్బీసీ) సొరంగం నిర్మాణ పనుల్లో ఎలాంటి జాప్యాన్ని సహించబోమని నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఎన్.ఉత్తమ్ కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. సొరంగ మార్గంలో మిగిలిన పనులను నిరంతరంగా, వేగవంతంగా పూర్తి చేయడానికి ప్రత్యేక రూట్ మ్యాప్‌ను రూపొందించినట్లు వెల్లడించారు. గతంలో చోటుచేసుకున్న ప్రమాదాలు పునరావృతం కాకుండా భద్రతా ప్రమాణాలపై ప్రభుత్వం అత్యంత కఠినంగా వ్యవహరిస్తుందని తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని తన కార్యాలయంలో ఎస్ఎల్బీసీతోపాటు కాళేశ్వరం ఎత్తిపోతల పథకంలో భాగమైన మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణ పనులపై నీటిపారుదల శాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడారు. ఎస్ఎల్బీసీ సొరంగ మార్గంలో మిగిలిన భాగం పూర్తి చేయడానికి నేషనల్ జియోఫిజికల్ రీసెర్చ్ ఇన్‌స్టిట్యూట్ (ఎన్‌జీఆర్ఐ) సహకారంతో నిర్వహించిన సర్వే ఆధారంగా రూపొందించిన నివేదిక నిర్మాణ పనులకు ఎంతో దోహదపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. సొరంగ నిర్మాణ పనులు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, శాస్త్రీయ పద్ధతుల్లో కొనసాగాలని, ఈ ప్రక్రియ మొత్తం నిరంతర అధికారుల పర్యవేక్షణలో సాగాలని ఆదేశించారు. ప్రాజెక్టు నిర్వహణ కోసం ప్రత్యేక డివిజన్‌ను ఏర్పాటు చేసి, ఆపరేషన్ బృందానికి ప్రత్యేక చీఫ్ ఇంజినీర్‌ను నియమించాలని సూచించారు. అలాగే భద్రత, నాణ్యతా ప్రమాణాలను కచ్చితంగా పాటించేలా ప్రభుత్వం నియమించిన చీఫ్ ఇంజినీర్‌కు సహకరించేలా స్వతంత్ర పర్యవేక్షణ కన్సల్టెంట్‌ను నియమించాలని తెలిపారు. సొరంగ పనుల పురోగతిని క్షేత్రస్థాయిలో పర్యవేక్షించేందుకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్‌ను భాగస్వామిగా తీసుకోవాలని నిర్ణయించినట్లు వెల్లడించారు. గనుల అనుభవం కలిగిన సింగరేణి సంస్థ భాగస్వామ్యం వల్ల భద్రతా ప్రమాణాలు మరింత మెరుగుపడతాయని అభిప్రాయపడ్డారు. సెంట్రల్ వాటర్ అండ్ పవర్ రీసెర్చ్ స్టేషన్ (సీడబ్ల్యూపీఆర్ఎస్) నిర్వహించే పరీక్షల షెడ్యూల్ ప్రాజెక్ట్ డిజైనర్ల పనితో సమన్వయంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. దీనివల్ల నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీ (ఎన్‌డీఎస్ఏ) నుంచి దశలవారీగా అవసరమైన అనుమతులు సులభంగా పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. ఫిబ్రవరి 16 తర్వాత ఎన్‌డీఎస్ఏ నిపుణుల కమిటీతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు. మేడిగడ్డ, సుందిళ్ల, అన్నారం బ్యారేజీల పునరుద్ధరణ పనుల విషయంలో కూడా ఎలాంటి ఆలస్యం జరగకుండా యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశించారు. ఇందుకు అవసరమైన అన్ని కేంద్ర, జాతీయ స్థాయి అనుమతులను వేగవంతంగా పొందేలా చర్యలు తీసుకోవాలని, పనుల పురోగతిపై రోజువారీ సమీక్షలు నిర్వహించాలని సూచించారు. ప్రజలకు సురక్షితమైన, స్థిరమైన నీటిపారుదల వ్యవస్థను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని మంత్రి ఉత్తమ్ స్పష్టం చేశారు.

---

## గొంతెమ్మ కోర్కెలు వద్దు!

- పొత్తులకు తలుపులు తెరిచే ఉన్నాయి
- వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలి
- ఈ ఎన్నికలు దొరల పాలనకు చరమగీతం పాడే సెమీ ఫైనల్స్
- మంత్రి పొంగులేటి వ్యాఖ్యలు

ఖమ్మం, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ): కాంగ్రెస్ పార్టీతో కలిసి నడిచేందుకు సిద్ధంగా ఉన్న పార్టీలకు ఎప్పుడూ ఆహ్వానం ఉంటుందని, అయితే మిత్రపక్షాలు గొంతెమ్మ కోర్కెలు కోరకూడదని.. వాస్తవ పరిస్థితులకు అనుగుణంగా ఉండాలని సూచించారు. ఆదివారం ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని ఏదులాపురం మున్సిపాలిటీలో ప్రచారం నిర్వహించిన మంత్రి పొత్తుల అంశంపై స్పష్టతనిచ్చారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికలను కేవలం స్థానిక ఎన్నికలుగా చూడటం లేదని, ఇవి దొరల పాలనకు చరమగీతం పాడే సెమీ ఫైనల్స్ అని అభివర్ణించారు. ఈ ఎన్నికల్లో కూడా ఓడిపోతే బీఆర్ఎస్ భవిష్యత్తు ఏంటో ఆ పార్టీ నేతలే చెప్పాలని ఎద్దేవా చేశారు. ప్రభుత్వ పథకాలను నేరుగా ప్రజల్లోకి తీసుకెళ్తామని, గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సాధించిన విజయాన్ని మున్సిపల్ ఎన్నికల్లోనూ పునరావృతం చేస్తామని మంత్రి ధీమా వ్యక్తం చేశారు. కేవలం ప్రజల్లో ఉండి, వారితో మమేకమైన నేతలకే పార్టీ బీ ఫామ్‌లను కేటాయిస్తుందని ఈ సందర్భంగా స్పష్టం చేశారు. ఇదిలాఉంటే పొత్తులపై మంత్రి పొంగులేటి చేసిన వ్యాఖ్యలు ఖమ్మం రాజకీయాల్లో ఇప్పుడు హాట్ టాపిక్‌గా మారాయి.

---

## సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనం

- సామాజిక శాస్త్రవేత్త వకుళాభరణం కృష్ణమోహన్ రావు



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ) : కేంద్ర బడ్జెట్ సామాజిక న్యాయానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచిందని తెలంగాణ వెనుకబడిన తరగతుల కమిషన్ మాజీ చైర్మన్, సామాజిక శాస్త్రవేత్త డాక్టర్ వకుళాభరణం కృష్ణమోహన్ రావు అభిప్రాయపడ్డారు. ఈ బడ్జెట్‌లో సంక్షేమాన్ని విడివిడిగా పథకాలుగా కాకుండా, సమాజాన్ని దీర్ఘకాలిక మార్పు దిశగా నడిపించే సమగ్ర సంస్కరణాత్మక దృక్పథం స్పష్టంగా ప్రతిబింబిస్తోందన్నారు. మానసిక ఆరోగ్య సేవల విస్తరణ, జిల్లా ఆసుపత్రుల్లో అత్యవసర వైద్య – ట్రామా సంరక్షణ బలోపేతం, ఉపాధి ఆధారిత రంగాల పటిష్టీకరణ లాంటి చర్యలు మానవ గౌరవం కేంద్రంగా ఉన్న సంక్షేమ ఆలోచనకు స్పష్టమైన న్యాయబద్ధీకరణగా నిలుస్తున్నాయని వ్యాఖ్యానించారు. మోదీ నాయకత్వంలో రూపొందిన బడ్జెట్‌ను 'వికసిత భారత్ దిశగా ప్రవేశ ద్వార బడ్జెట్'గా అభివర్ణించారు.

---

## తెలంగాణకు అన్యాయం.. కార్పొరేట్లకే లాభం

**బడ్జెట్‌పై ప్రజా సంఘాలు, సీపీఐ నేతల మండిపాటు**

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ) : కేంద్ర బడ్జెట్‌పై ప్రజా సంఘాలు, సీపీఐ నేతలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ బడ్జెట్ తెలంగాణకు తీవ్ర అన్యాయం చేస్తూ, కార్పొరేట్ వర్గాలకు మాత్రమే మేలు చేకూర్చిందని ఆరోపించారు. విద్య, ఉపాధి, ఆరోగ్యం, సామాజిక సంక్షేమ రంగాలకు కేటాయింపులు తగ్గించి ప్రజల ప్రయోజనాలను పూర్తిగా విస్మరించారని విమర్శించారు.

### కార్పొరేట్ వర్గాలకే లబ్ధి : తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు

కేంద్ర బడ్జెట్ పేదలు, మధ్యతరగతి వర్గాలను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందని సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కెళ్లపల్లి శ్రీనివాసరావు అన్నారు. సబ్ కా సాత్, సబ్ కా వికాస్ నినాదం మాటలకే పరిమితమైందని, వాస్తవంగా కార్పొరేట్ వర్గాలకు మాత్రమే లాభం చేకూర్చేలా బడ్జెట్ రూపొందించారని విమర్శించారు. విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలకు అరకొర నిధులు కేటాయించారని, ధరల నియంత్రణపై ఎలాంటి చర్యలు లేవన్నారు. తెలంగాణకు హైస్పీడ్ రైళ్లు తప్ప ఇతర ప్రధాన ప్రాజెక్టులకు కేటాయింపులు లేవన్నారు.

### ఇది డొల్ల బడ్జెట్ : పల్లా వెంకటరెడ్డి

ఇది డొల్ల బడ్జెట్ అని సీపీఐ జాతీయ కార్యదర్శి పల్లా వెంకటరెడ్డి విమర్శించారు. ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ఆర్థిక అసమానతలపై బడ్జెట్‌లో స్పష్టమైన పరిష్కారాలు లేవన్నారు. వికసిత్ భారత్ – 2047 పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని ఆరోపించారు. సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతున్నా సంపద పన్ను విధించేందుకు ప్రభుత్వం సిద్ధంగా లేదన్నారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల విలీనాలు బడా కార్పొరేట్ సంస్థలకు మేలు చేసేలా ఉన్నాయని తెలిపారు.

### తెలంగాణకు తీవ్ర నిరాశ : కూనంనేని సాంబశివరావు

బడ్జెట్ తీవ్ర నిరాశ కలిగించిందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. విభజన హామీలైన బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, మెట్రో విస్తరణ, రీజినల్ రింగ్ రోడ్, జాతీయ హోదా ప్రాజెక్టులపై ఎలాంటి ప్రకటనలు లేవన్నారు.

---

## పెండింగ్ బిల్లులకు రూ.720 కోట్లు విడుదల

- డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశాలు

హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ) : ప్రభుత్వ ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.720 కోట్లను విడుదల చేసింది. డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఆదేశాలతో ఈ నిధులను ఒకేసారి క్లియర్ చేశారు. 2022 నుంచి 2025 ఫిబ్రవరి వరకు ప్రభుత్వ ఉద్యోగులకు సంబంధించిన సరెండర్ లీవ్ ఎన్‌క్యాష్‌మెంట్ పెండింగ్ మొత్తాన్ని తాజా నిధుల విడుదలతో పూర్తిగా చెల్లించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి ఇచ్చిన హామీలను దశలవారీగా అమలు చేస్తూ వస్తోంది. ఉద్యోగుల పెండింగ్ బిల్లుల చెల్లింపుల కోసం ప్రభుత్వం ఇప్పటికే గ్రీన్ ఛానల్ ద్వారా నెలవారీగా నిధులు విడుదల చేస్తోంది. ఇందులో భాగంగానే తాజాగా రూ.720 కోట్లను విడుదల చేసినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలో పెండింగ్‌లో ఉన్న బకాయిలను కూడా క్లియర్ చేసే దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది. గత సంవత్సరం జూన్ నెలాఖరులో రూ.183 కోట్లను విడుదల చేసిన ప్రభుత్వం.. ఆ తర్వాత ఆగస్టు నుంచి ప్రతి నెలా కనీసం రూ.700 కోట్లకుపైగా నిధులను విడుదల చేస్తూ వస్తోంది. ఉద్యోగ సంఘాలకు ఇచ్చిన హామీ మేరకు భవిష్యత్తులోనూ ప్రతినెల రూ.700 కోట్లకు పైగా నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ బిల్లుల విడుదలలో గ్రాట్యుటీ, జీపీఎఫ్, సరెండర్ లీవులు, వివిధ అడ్వాన్సుల చెల్లింపులు కూడా ఉన్నట్లు అధికారులు తెలిపారు. తాజా నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆనందం వ్యక్తమవుతోంది.

---

## సుప్రీం గైడ్‌లైన్స్ ప్రకారం జర్నలిస్టులకు స్థలాలు ఇవ్వొచ్చు

**హైకోర్టు మాజీ న్యాయమూర్తులు, న్యాయవాదులు**



హైదరాబాద్, ఫిబ్రవరి 1 (తెలుగుప్రభ) : జవహర్‌లాల్ నెహ్రూ జర్నలిస్టు హౌసింగ్ సొసైటీ (టీం జేఎన్‌జే)కి చెందిన జర్నలిస్టులకు సుప్రీంకోర్టు గైడ్‌లైన్స్ ప్రకారమే ఇళ్ల స్థలాలు కేటాయించే వెసులుబాటు ప్రభుత్వానికి ఉందని న్యాయనిపుణులు అభిప్రాయపడ్డారు. సంక్షేమ రంగాలకు ప్రాధాన్యం ఇవ్వడంలో ప్రభుత్వానికి విచక్షణాధికారం ఉందని సుప్రీం తీర్పులోనే స్పష్టంగా పేర్కొన్నారని తెలిపారు. ఆదివారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో టీం జేఎన్‌జే ఆధ్వర్యంలో 'ఇళ్ల స్థలాలు – మార్గదర్శకాలు' అంశంపై న్యాయనిపుణులతో సమావేశం నిర్వహించగా.. హైకోర్టు మాజీ న్యాయమూర్తులు జస్టిస్ బీఎస్ నారాయణ, జస్టిస్ చంద్రకుమార్, సీనియర్ న్యాయవాది చిక్కుడు ప్రభాకర్ హాజరయ్యారు. 18 ఏళ్లుగా డబ్బులు చెల్లిస్తూ ఇళ్ల స్థలాల కోసం పోరాడుతున్న జర్నలిస్టులకు న్యాయం చేసే అవకాశాలు రాష్ట్ర ప్రభుత్వానికి పుష్కలంగా ఉన్నాయని వారు పేర్కొన్నారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో సుప్రీంకోర్టు తీర్పు దారులు మూయలేదని, నిబంధనల ప్రకారమే కేటాయింపులకు అవకాశం ఉందని జస్టిస్ బీఎస్ నారాయణ స్పష్టం చేశారు. సుప్రీంకోర్టు తీర్పులోని ప్యారా నెంబర్ – 95లో పేర్కొన్న అంశాలను పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేల లాంటి ఎలైట్ వర్గాలతో జర్నలిస్టులను పోల్చడం సరికాదన్నారు. జర్నలిస్టుల దయనీయ ఆర్థిక పరిస్థితిని పరిగణనలోకి తీసుకొని సంక్షేమం అందిస్తే న్యాయవ్యవస్థ తప్పుపట్టే అవకాశమే లేదన్నారు. సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాదులు సిద్ధార్థ లూథ్రా, శేషాద్రినాయుడు, హైకోర్టు సీనియర్ అడ్వకేట్లు వేదుల వెంకట రమణ, చిక్కుడు ప్రభాకర్ ఇచ్చిన లీగల్ ఒపీనియన్ల ప్రకారం పేట్‌బషీరాబాద్, నిజాంపేటలో గతంలో కేటాయించిన స్థలాలను జర్నలిస్టులకు ఇచ్చే వెసులుబాటు ఉందని తెలిపారు. ఐఏఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలతో జర్నలిస్టుల ఆర్థిక స్థితిగతులను ఒకే ప్రమాణంలో చూడరాదని జస్టిస్ చంద్రకుమార్ అన్నారు. ప్రజాస్వామ్యంలో నాలుగో స్థంభంగా గుర్తింపు పొందిన జర్నలిస్టులు ఆర్థికంగా ఎలైట్ వర్గాలతో సమానంగా లేరని స్పష్టం చేశారు. టీం జేఎన్‌జే సభ్యులకు ఇళ్ల స్థలాల ఆశ చూపుతూ ప్రభుత్వం 18 ఏళ్లు గడిపిందని, ఈ కాలంలో దాదాపు 80 మంది జర్నలిస్టులు మరణించారని ఆవేదన వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు తీర్పును బూచీగా చూపాల్సిన అవసరం లేదని, అదే తీర్పులోని మార్గదర్శకాల ప్రకారమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వొచ్చని అభిప్రాయపడ్డారు. తీర్పులో వెలువరించిన అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి స్థలాలు సాధించుకోవాలని సూచించారు. చిక్కుడు ప్రభాకర్ మాట్లాడుతూ కొందరికి ఇళ్ల స్థలాలు ఇచ్చి, మరికొందరికి ఇవ్వకపోవడం మౌలిక సూత్రాలకు విరుద్ధమని స్పష్టం చేశారు. ఇప్పటికే మూడు దఫాలుగా సీనియర్ జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని, మరి టీం జేఎన్‌జే జర్నలిస్టులు ఎందుకు ఆ లబ్ధిని పొందకూడదని ప్రశ్నించారు. కార్యక్రమంలో టీం జేఎన్‌జే డైరెక్టర్లు పీవీ రమణారావు, కొండం అశోక్‌రెడ్డి, సీనియర్ జర్నలిస్టులు, సొసైటీ సభ్యులు పాల్గొన్నారు.

---


**స్వాధీనత ప్రకటన (స్థిరాస్తి కొరకు) రూల్ 8-(1)**

దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ మరియు రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంట్రెస్ట్ యాక్ట్ 2002 కింద IIFL హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ (గతంలో ఇండియా ఇన్ఫోలైన్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ అని పిలువబడేది) (IIFL-HFL) యొక్క అధీకృత అధికారి మరియు సెక్యూరిటీ ఇంట్రెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని సెక్షన్ 13(12)తో రూల్ 3 కలిపి ఇవ్వబడిన అధికారాలను వినియోగించుకుంటూ, కంపెనీ యొక్క అధీకృత అధికారి రుణగ్రహీత/సహ-రుణగ్రహీతలకు మొత్తాన్ని తిరిగి చెల్లించమని డిమాండ్ నోటీసు జారీ చేశారు, దిగువ సంతకందారు చెప్పిన నిబంధనలలోని సెక్షన్ 13(4) కింద అతనికి ఇవ్వబడిన అధికారాలను వినియోగించి ఇక్కడ వివరించిన ఆస్తిని స్వాధీనం చేసుకున్నాడని రుణగ్రహీతకు మరియు ప్రజలకు ఇందుమూలంగా నోటీసు ఇవ్వబడుతోంది. ముఖ్యంగా రుణగ్రహీత మరియు సాధారణంగా ప్రజలు ఆస్తితో వ్యవహరించవద్దని ఇందుమూలంగా హెచ్చరిస్తున్నారు మరియు ఆస్తితో జరిగే ఏవైనా లావాదేవీలు ఇక్కడ పేర్కొన్న మొత్తానికి వడ్డీతో సహా IIFL HFL వారికి ఛార్జీకి లోబడి ఉంటాయి. "చట్టంలోని సెక్షన్ 13లోని సబ్-సెక్షన్ (8)లోని నిబంధనలను గమనించవల్సిందిగా రుణగ్రహీతను కోరడమైనది. రుణగ్రహీత "IIFL HFL" యొక్క బకాయిలను అన్ని ఖర్చులు, ఛార్జీలు మరియు ఖర్చులతో కలిపి, అమ్మకం లేదా బదిలీ కోసం నిర్ణయించిన తేదీకి ముందు ఏ సమయంలోనైనా క్లియర్ చేస్తే, సెక్యూర్డ్ ఆస్తులను "IIFL HFL" విక్రయించదు లేదా బదిలీ చేయదు మరియు సెక్యూర్డ్ ఆస్తుల బదిలీ లేదా అమ్మకం కోసం "IIFL HFL" తదుపరి చర్య తీసుకోదు.

| రుణగ్రహీత(లు)/ సహ-రుణగ్రహీత (లు) పేరు | సెక్యూర్డ్ ఆస్తి (స్థిరాస్తి) వివరణ | రావల్సిన బకాయి మొత్తం (రూ.) | డిమాండ్ నోటీస్ తేది | స్వాధీనత తేది |
|---|---|---|---|---|
| శ్రీ రాజ్ కుమార్ కొట్టే శ్రీమతి కొట్టే మౌనిక (ప్రాస్పెక్ట్ నెం IL10568030) | డోర్ నెం 11/35/1, కుర్చపల్లి గ్రామం, రఘునాథపల్లి మండలం, జనగాం జిల్లా, టి.ఎస్ - 506252 విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమివిస్తీర్ణం, కార్పెట్‌ఏరియా, నిర్మితవిస్తీర్ణం ఆస్తి విస్తీర్ణం: 1440, 300.00, 342.20 సరిహద్దులు: ఉత్తరం: రోడ్డు దక్షిణం: పర్నాండి శంకర్ ఇల్లు తూర్పు: పర్నాండి కొమురయ్య ప్లాట్ నెం పడమర: రోడ్డు | రూ.412623/- నాలుగు లక్షల పన్నెండు వేల ఆరు వందల ఇరవై మూడు రూపాయలు మాత్రమే | 17-09-2025 | 29/01/2026 |
| శ్రీ మోహన్ వాంకుడోతు శ్రీమతి మంజుల (ప్రాస్పెక్ట్ నెం IL10684518) | డోర్ నెం:3-46, అసెస్‌మెంట్ నెం. 262, గొల్లపల్లె గ్రామం, చెన్నారావుపేట మండలం, వరంగల్ జిల్లా, టి.ఎస్ విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమివిస్తీర్ణం, నిర్మితవిస్తీర్ణం ఆస్తి విస్తీర్ణం: 3189.00, 303, 379.00 సరిహద్దులు: ఉత్తరం: ఉమ్మడి దారి దక్షిణం: వాంకుడోతు రవి ఇల్లు & ఖాళీ స్థలం తూర్పు: గ్రామ పంచాయతీ సిసి రోడ్డు పడమర:వాంకుడోతు స్వామి ఖాళీ స్థలం | రూ.1137853/- పదకొండు లక్షల ముప్పై ఏడు వేల ఎనిమిది వందల యాభై మూడు రూపాయలు మాత్రమే | 29-09-2025 | 29/01/2026 |
| శ్రీ బొజ్జా రాజు శ్రీమతి బొజ్జా లక్ష్మి లక్ష్మి మార్బుల్స్ (ప్రాస్పెక్ట్ నెం IL10694856) | ఇంటి నెం. 4-136, అసెస్‌మెంట్ నెం. 1564, ఘన్‌పూర్ స్టేషన్ గ్రామం మరియు మండలం, జనగాం, టి.ఎస్., విస్తీర్ణం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమివిస్తీర్ణం, నిర్మితవిస్తీర్ణం ఆస్తి విస్తీర్ణం: 945.00, 525, 625.00 సరిహద్దులు: ఉత్తరం: 30 అడుగుల వెడల్పు గల రహదారి దక్షిణం: చింత సంగీత ప్లాట్ తూర్పు: వడ్లకొండ హిమజ ఇల్లు పడమర: లత ప్లాట్ | రూ.1043364/- పది లక్షల నలభై మూడు వేల మూడు వందల అరవై నాలుగు రూపాయలు మాత్రమే | 29-09-2025 | 29/01/2026 |
| శ్రీ రాయిరోజు యాకాంబ్రం చారి శ్రీమతి రాయిరోజు ఉమ (ప్రాస్పెక్ట్ నెం IL10715905) | ఇంటి నెం. 6/76/1, అసెస్‌మెంట్ నెం. 798, సముద్రాల, ఘన్‌పూర్ మండలం, జనగాం, టి.ఎస్. వైశాల్యం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమివైశాల్యం, నిర్మితవైశాల్యం ఆస్తి వైశాల్యం: 2346.00, 250, 295.10 సరిహద్దులు: ఉత్తరం: ఎనుగుల వెంకట కృష్ణారెడ్డి గారి ఇల్లు దక్షిణం: సి సి రోడ్డు తూర్పు: నిమ్మ బాపు రెడ్డి గారి ఇల్లు పడమర: బత్తుల రాములు గారి ఇల్లు | రూ.869236/- రూపాయలు ఎనిమిది లక్షల అరవై తొమ్మిది వేల రెండు వందల ముప్పై ఆరు మాత్రమే | 29-09-2025 | 29/01/2026 |
| శ్రీ కొంతం కృష్ణమూర్తి శ్రీమతి కొంతం కవిత (ప్రాస్పెక్ట్ నెం IL10788418) | డోర్ నెం:2-199/52/2/ఏ, తమ్మడపల్లి గ్రామం, జాఫర్‌గఢ్ మండలం, జనగాం జిల్లా, తెలంగాణ - 506316 వైశాల్యం (చదరపు అడుగులలో): ఆస్తి రకం: భూమివైశాల్యం, కార్పెట్‌వైశాల్యం, నిర్మితవైశాల్యం ఆస్తి వైశాల్యం: 2835.00, 480.00, 600.00 సరిహద్దులు: ఉత్తరం: సి సి రోడ్డు దక్షిణం: మాచర్ల కొమురయ్య గారి ఇల్లు తూర్పు: జి పి రోడ్డు పడమర: అన్నెపు అశోక్ గారి ప్లాట్ | రూ.457041/- రూపాయలు నాలుగు లక్షల యాభై ఏడు వేల నలభై ఒకటి మాత్రమే | 19-09-2025 | 29/01/2026 |

తదుపరి వివరాల కొరకు **బ్రాంచ్ కార్యాలయం:** ఇంటి నెం: 2-5-478, అదాలత్ సర్కిల్, డీఈఓ కార్యాలయం ఎదురుగా, డీసీ ప్లాజా, 1వ అంతస్తు, హనుమకొండ, వరంగల్ 506001 // డి.నెం. 5-9-22/బి/501, 5వ అంతస్తు, మై హోమ్ సరోవర్ ప్లాజా, సెక్రటేరియట్ రోడ్, హైదరాబాద్-500004 / **కార్పొరేట్ కార్యాలయం:** ప్లాట్ నం.98, ఫేజ్-IV, ఉద్యోగ్ విహార్, గుర్గావ్, హర్యానా వద్ద అధీకృత అధికారిని సంప్రదించగలరు.

ప్రదేశం: తెలంగాణ, తేది: 02.02.2026 — సం/- అధీకృత అధికారి, ఐఐఎఫ్ఎల్ హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్ తరపున



**MIC Electronics Limited**

CIN: L31909TG1988PLC008652
Regd. Off: Plot No. 192/B, Phase-II, IDA, Cherlapally, Rangareddi, Hyderabad, Telangana - 500051.
Ph: +91 40 27122222 | Website: www.mic.co.in | Email id: cs@mic.co.in.

**డిసెంబర్ 31, 2025తో ముగిసిన త్రైమాసిక కాలానికి ఆడిట్ చేయని స్టాండ్ అలోన్ మరియు కన్సాలిడేటెడ్ ఆర్థిక ఫలితాల యొక్క సారాంశం** (రూ.లక్షలలో)

| స్టాండ్అలోన్: ముగిసిన 3 నెలలు 31.12.2025 | స్టాండ్అలోన్: ముగిసిన ముందు 3 నెలలు 30.09.2025 | స్టాండ్అలోన్: ముందు సంవత్సరం నందు ముగిసిన ఇవే 3 నెలలు 31.12.2024 | స్టాండ్అలోన్: ముగిసిన ప్రస్తుత కాలం కొరకు సంవత్సరం నుండి తేదీకి సంఖ్యలు (9ఎం) 31.12.2025 | స్టాండ్అలోన్: ముగిసిన ముందు కాలం కొరకు సంవత్సరం నుండి తేదీకి సంఖ్యలు (6ఎం) 31.12.2024 | స్టాండ్అలోన్: ముగిసిన ముందు గణక సంవత్సరం 31.03.2025 | క్ర. సం | వివరములు | కన్సాలిడేటెడ్: ముగిసిన 3 నెలలు 31.12.2025 | కన్సాలిడేటెడ్: ముగిసిన ముందు 3 నెలలు 30.09.2025 | కన్సాలిడేటెడ్: ముందు సంవత్సరం నందు ముగిసిన ఇవే 3 నెలలు 31.12.2024 | కన్సాలిడేటెడ్: ముగిసిన ప్రస్తుత కాలం కొరకు సంవత్సరం నుండి తేదీకి సంఖ్యలు (9ఎం) 31.12.2025 | కన్సాలిడేటెడ్: ముగిసిన ముందు కాలం కొరకు సంవత్సరం నుండి తేదీకి సంఖ్యలు (6ఎం) 31.12.2024 | కన్సాలిడేటెడ్: ముగిసిన ముందు గణక సంవత్సరం 31.03.2025 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి | | | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేయనివి | ఆడిట్ చేసినవి |
| 1277.72 | 1277.04 | 1223.55 | 3729.84 | 3457.32 | 6294.69 | 1 | కార్యకలాపాల నుండి మొత్తం ఆదాయం | 9037.38 | 3841.89 | 1223.55 | 14054.35 | 5085.08 | 9600.36 |
| 142.83 | 221.56 | 216.62 | 531.16 | 623.75 | 1302.66 | 2 | నికర లాభం /(నష్టం) కాలానికి (పన్ను, మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంలకు ముందు) | 187.72 | 216.80 | 216.56 | 571.22 | 625.67 | 1306.79 |
| 142.83 | 221.56 | 216.62 | 531.16 | 623.75 | 1302.66 | 3 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్నుకు ముందు (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 187.72 | 216.80 | 216.56 | 571.22 | 625.67 | 1306.79 |
| 142.83 | 221.56 | 216.62 | 531.16 | 623.75 | 979.00 | 4 | నికర లాభం /(నష్టం) కాలానికి పన్ను తరువాత (మినహాయింపదగిన మరియు / లేదా అసాధారణ ఐటంల తరువాత) | 187.72 | 216.80 | 216.56 | 571.22 | 625.67 | 983.13 |
| 142.83 | 221.56 | 216.62 | 531.16 | 623.75 | 965.30 | 5 | మొత్తం సమగ్ర ఆదాయం కాలానికి (లాభం/(నష్టం) కాలానికి (పన్ను తరువాత మరియు ఇతర సమగ్ర ఆదాయం (పన్ను తరువాత) కలిగి ఉన్నది) | 187.72 | 216.80 | 216.56 | 571.22 | 625.67 | 969.43 |
| 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 | 6 | ఈక్విటీ వాటా మూలధనం | 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 | 4820.23 |
| - | - | - | - | - | 17341.27 | 7 | ఇతర ఈక్విటీ (రీవాల్యుయేషన్ రిజర్వులు మినహా) | - | - | - | - | - | 17439.07 |
| | | | | | | 8 | ప్రతి వాటా ఆర్జనలు (రూ. 2/- ఒక్కొక్కటి) (కొనసాగుతున్న మరియు నిలిపివేసిన కార్యకలాపాల కొరకు) | | | | | | |
| 0.06 | 0.09 | 0.09 | 0.22 | 0.26 | 0.40 | | 1. బేసిక్: | 0.08 | 0.09 | 0.09 | 0.24 | 0.26 | 0.40 |
| 0.06 | 0.09 | 0.09 | 0.22 | 0.26 | 0.40 | | 2. డైల్యూటెడ్ : | 0.08 | 0.09 | 0.09 | 0.24 | 0.26 | 0.40 |

**సూచనలు:**
పైన తెల్పినవి జనవరి 31, 2026న జరిగిన వారి సంబంధిత సమావేశముల వద్ద డైరెక్టర్ల బోర్డుచే ఆమోదించబడిన మరియు ఆడిట్ కమిటీచే సమీక్షించబడిన త్రైమాసిక ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాలు (స్టాండ్ అలోన్ & కన్సాలిడేటెడ్) యొక్క వివరణాత్మక నమూనా యొక్క సారాంశం మరియు అవి సెబీ (లిస్టింగ్ ఆబ్లిగేషన్స్ మరియు డిస్‌క్లోజర్ రిక్వైర్‌మెంట్స్) రెగ్యులేషన్స్, 2015 యొక్క రెగ్యులేషన్ 33 క్రింద స్టాక్ ఎక్స్ఛేంజీలు అనగా బిఎస్ఇ & ఎన్ఎస్ఇతో దాఖలు చేయబడినవి. త్రైమాసిక మరియు అర్ధ సంవత్సరం ఆడిట్ చేయని ఆర్థిక ఫలితాల యొక్క పూర్తి నమూనా స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్ www.bseindia.com, www.nseindia.com మరియు కంపెనీ వెబ్‌సైట్ www.mic.co.in వద్ద కూడా అందుబాటులో ఉన్నవి. వీటిని దిగువ ఇవ్వబడిన క్యూఆర్ కోడ్ స్కాన్ చేయడం ద్వారా పొందవచ్చును.

Place : Hyderabad
Date : 31.01.2026

By order of the Board
For **MIC Electronics Limited**
Sd/-
**Kaushik Yalamanchili**
Managing Director
DIN: 07334243

# U GRO Capital Limited

4th Floor, Tower 3, Equinox Business Park, LBS Road, Kurla, Mumbai 400070

## SALE NOTICE FOR SALE OF IMMOVABLE PROPERTIES

**E-AUCTION SALE NOTICE OF 30 DAYS FOR SALE OF IMMOVABLE ASSET(S)["SECURED ASSET(S)"] UNDER THE SECURITIZATION AND RECONSTRUCTION OF FINANCIAL ASSETS AND ENFORCEMENT OF SECURITY INTEREST ACT, 2002 READ WITH PROVISO TO RULE 8 AND 9 OF THE SECURITY INTEREST (ENFORCEMENT) RULES, 2002.**

Notice is hereby given to the public in general and in particular to the Borrower(s) and Guarantor(s) that the below describedSecured Asset(s) mortgaged / charged to **U GRO Capital Limited** ("Secured Creditor"), the possession of which has been taken by the authorised officer of Secured Creditor, will be sold on **"Asis what is" and "As is where is" and "Whatever there is"** on the date and time mentioned herein below, for recovery of the dues mentioned herein below and further interest and other expenses thereon till the date of realization of amount, due to Secured Creditor from the Borrower(s) and Guarantor(s) mentioned herein below. The Reserve Price, Earnest Money Deposit (EMD) and last date of EMD deposit is also mentioned herein below:

| Sl. No. | Details of Borrower(s) / Guarantor(s) | Details of Demand Notice | Details of Auction | |
|---|---|---|---|---|
| 1 | **1. ASR AGRO INDUSTRIES 2. ANDE KAVITHA 3. RAJI REDDY ANDE Loan Account Number: HCFSID-SEC00001037830** | **13(2)Date of Notice: 14-Jul-2025** / **Outstanding Amount: Rs. 3,491,731.00/- as on 10/07/2025** | **Reserve Price** | **Rs. 31,76,250/-** |
| | | | EMD | Rs. 3,17,625/- |
| | | | Last date of EMD Deposit | 05.03.2026 |
| | | | **Date of Auction** | **06.03.2026** |
| | | | Time of Auction | 11 AM to 01 PM |
| | | | **Incremental Value** | **Rs. 50,000/-** |

**Description of Secured Asset(s):** All that the Open place of Survey Nos: 599/1/1, Admeasuring Area 605 Sq. Yards, or 508.2 5q. Mtrs. Situated at Nizampet Village, Mandal Nizampet, District Medak. As **Bounded By :** North: Open place of Donor South: Nizampet to Siddipet Wide Road East: Open place of Donor West: Open place of Donor

| Sl. No. | Details of Borrower(s) / Guarantor(s) | Details of Demand Notice | Details of Auction | |
|---|---|---|---|---|
| 2 | **1. AMEENA ENTERPRISES 2. SHAIK BEEBI FATHIMA 3. SAFDER SHAIK Loan Account Number: HCFHYD-SEC00001005126** | **13(2)Date of Notice: 23/06/2025** / **Outstanding Amount: Rs. 28,14,288.00/- as on 16-JUN-2025** | **Reserve Price** | **Rs. 74,16,575/-** |
| | | | EMD | Rs. 7,41,658/- |
| | | | Last date of EMD Deposit | 05-03-2026 |
| | | | **Date of Auction** | **06-03-2026** |
| | | | Time of Auction | 11 AM to 01 PM |
| | | | **Incremental Value** | **Rs. 50,000/-** |

**Description of Secured Asset(s):** All that piece and parcel of immovable property being Residential House bearing Municipal No. 9-1-1/117/A, total admeasuring 150 Sq. Yards, or 125.40 Square Meters, situated at "Hasham Nagar, Langer House, Hyderabad, Telangana, Pin Code – 500008. Butted and **bounded on the -** North by Neighbour's House, on the South by 30'Wide Road, on the East by Neighbour's House, on the West by Neighbour's House.

For detailed terms and conditions of the sale, please refer to the link provided in U GRO Capital Limited/Secured Creditor's website. i.e. **www.ugrocapital.com** or contact the undersigned at **authorised.officer@ugrocapital.com** **Contact No.-9731972002 (Mr. Deepu Divakar)**

**Place: TELANGANA** **Sd/-(Authorised Officer)**
**Date: 02/02/2026** **For UGRO Capital Limited**

# PIRAMAL FINANCE LTD

CIN:L65910MH1984PLC032639
Regd. Office: Unit No.601, 6th Floor, Amiti Building, Agastya Corporate Park, Kamani Junction, Opp: Fire station, LBS Marg, Kurla (West), Mumbai -400 070
T+91 22 3802 4000, www.piramalfinance.com

## APPENDIX IV Rule 8(1) POSSESSION NOTICE

Whereas, the undersigned being the Authorized Officer of **PIRAMAL FINANCE LIMITED**, under the Securitisation and Reconstruction of Financial Assets and Enforcement of Security Interest Act 2002 and in exercise of powers conferred under section 13(12) read with Rule 3 of the Security Interest (Enforcement) Rules 2002, Demand Notice(s) issued by the Authorised Officer of the company to the Borrower(s) / Guarantor(s) mentioned herein below to repay the amount mentioned in the notice within 60 days from the date of receipt of the said notice. The borrower having failed to repay the amount, notice is hereby given to the Borrower(s) / Guarantor(s)and the public in general that the undersigned has taken possession of the property described herein below in exercise of powers conferred on him under Sub-Section (4) of the Section 13 of the said Act read with Rule 8 of the Security Interest Enforcement rules, 2002. The borrower's attention is invited to provisions of sub section (8) of section 13 of the Act, in respect of time available, to redeem the secured assets. The borrower in particular and the public in general are hereby cautioned not to deal with the property and any dealings with the property will be subject to the charge of **PIRAMAL FINANCE LIMITED** for an amount as mentioned herein under with interest thereon.

| Sr. No. | Name of the Borrower(s)/ Guarantor(s) | Description of Secured Asset (Immovable Property) | Demand Notice Date and Amount | Date of Possession |
|---|---|---|---|---|
| 1 | **Uni Code :- HLSA00060527** **BRANCH NAME:- Hyderabad - Ameerpet Main** **Syed Yousuf** **Property Address:** Flat No.A5, Ground Floor, Aero View Towers, Sy No.140 & 141, House No.1-11-126/11, Shamlal Building, Begumpet, Hyderabad, Telangana - 500016. **Resident Address:** H No. 92, SRT 4th floor, Prakash Nagar, Ameerpet, Begumpet, Hyderabad, Telangana. **Office Address:** YMS Enterprises H No.1-8-385 A, Iqbal Dewdi Prakash Nagar, Land Mark Near Water Tank, Hyderabad Telangana - 500016 **Also at: Mallika Begum Mohd:** H No.92 SRT 4th Floor Prakash Nagar Ameerpet Begumpet Hyderabad Telangana - 500016 | All The piece and Parcel of the Property bearing All that the Residential Flat No.A-5, in Ground Floor, of "Aero View Towers", in Survey No.140 & 141, In Premises Municipal Bearing House No.1-11-126/11/5-A, (Old H No.1-11-126/11), (PTI No.1180122136), Having Plinth Area 1005 Square Feet, (Including Common Area), along with undivided Share of Land admeasuring 41.00 Square yards or equivalent to 34.27 Square Meters, Situated at "Shamlal Buildings", Begumpet, Hyderabad, Telangana State. East: Entrance, Staircase and Parking Area; West: Set Back; North: Set Back; South: Flat No.A-6. | **26/Sep/25 For Rs.32,02,617/-** | **29-01-2026** |
